## క్లుప్తంగా

### అందరి సహకారంతోనే అభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ పిన్నింటి రజనీ

**రణస్థలం:** మండల సమాగ్రాభివృద్ధికి అధికారుల తోడ్పాటు అవసరమని ఎంపీపీ పిన్నింటి రజనీ అన్నారు. రణస్థలం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గత మూడు నెలల్లో జరిగిన పనులు వివరించారు. వేసవి నేపథ్యంలో విద్యుత్ లో ఓల్టేజీ సమస్య ఉందని, త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతిలో చక్కటి ఫలితాలు సాధించారని తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి పాల్గొన్నారు.

### 12 నుంచి ఆదిశంకరాచార్య జయంతి వేడుకలు

**శ్రీకాకుళం కల్చరల్:** నగరంలోని గుజరాతిపేటలో రాజరాజేశ్వరీ లలితా మహాత్రిపుర సుందరి దేవీపీఠం, జగద్గురు ఆదిశంకర మహాసేన సనాతన ధార్మిక సిద్ధాంత సేవా ట్రస్ట్, జగద్గురు ఆదిశంకరచార్య సనాతన సాహిత్య సాధన మండలి సంయుక్త నిర్వహణలో ఈ నెల 12 నుంచి 19 వరకు శంకరాచార్యుని జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు పీఠం నిర్వాహకులు పెంట రామచంద్రశేఖరశర్మ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రోజూ సౌందర్యలహరి, శివానందలహరి, తోటకాష్టక పారాయణ జరుగుతాయని, భక్తులు పాల్గొనాలని కోరారు.

### అవ్వాతాతలకు వందనం



పెన్షనర్లకు సన్మానిస్తున్న ఎమ్మెల్యే కిరణ్

**ఎచ్చెర్ల క్యాంపస్:** ప్రతి ఇంటికి ఒకటో తేదీన వెళ్లి సామాజిక పింఛన్లు అందజేస్తున్న గ్రామ వలంటీర్ వ్యవస్థపై ప్రతిపక్షాలు, తోక సంస్థలు చేసిన తప్పుడు ఫిర్యాదులు వృద్ధుల పాలిట శాపంగా మారాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. అరిణాం అక్కివలసలో గురువారం అవ్వాతాతలకు వందనం పేరిట పింఛన్ లబ్ధిదారులను సన్మానించారు. ప్రతిపక్షాల కుట్రలు గుర్తించి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాగానే పాత విధానంలో ఇళ్లకే వచ్చి పింఛన్ పంపిణీ చేస్తారని చెప్పారు.

### ముమ్మరంగా వాహనాల తనిఖీ



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

**ఎచ్చెర్ల:** లావేరు మండలం అప్పాపురంలో ఎస్ఐ సీహెచ్ స్వామినాయుడు, సిబ్బంది, కేంద్ర బలగాలతో కలిసి గురువారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### నిర్భయంగా ఓటు వేయండి



అజ్జరాంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

**ఎచ్చెర్ల క్యాంపస్:** పౌరులు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జేఆర్‌పురం సీఐ జి.రామచంద్రరావు పిలుపునిచ్చారు. ఎచ్చెర్ల మండలం కొయ్యాం, అజ్జరాం గ్రామాల్లో గురువారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. కేంద్ర భద్రత బలగాలతో కలిసి కవాతు చేపట్టారు. ఎస్సై చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

### షిర్డీసాయికి పూజలు



**శ్రీకాకుళం కల్చరల్:** నగరంలోని ఇలిసిపురం ద్వారకానగర్‌లో షిరిడీసాయి బాబా సేవా సంస్థాన్ మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు చేసి మూడు హారతులు ఇచ్చి ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

---

గుర్తున్నాయా ఆ రోజులు.. రేషన్ తీసుకోవాలంటే గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చేది. వేలి ముద్ర పడకపోయినా, నెట్‌వర్క్ లేకపోయినా నిరాశగా వెనుదిరగాల్సి వచ్చేది. కూలి పని మానుకుని మరీ డీలర్ షాపు వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు ఉండేవి. మరి ఇప్పుడో.. ఇంటి వద్దకే వాహనం వస్తోంది. పెద్దగా ప్రయాస లేకుండానే రేషన్ అందుతోంది.
ఈ ఎండీయూ వాహనాల ద్వారా యువతకు ఉపాధి కూడా దొరికింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన మేలు ఇది.

టెక్కలి మండలం లింగాలవలస పంచాయతీ హరిపురం గ్రామంలో లబ్ధిదారుల చెంతకే ఎండీయూ వాహనాలతో రేషన్ సరుకులు ఇస్తున్న ఆపరేటర్లు (ఫైల్)



## రేషన్ బండి..

# కష్టాలు తీరాయండి

- విప్లవాత్మకంగా ఇంటికే రేషన్ పంపిణీ పథకం
- గత ప్రభుత్వంలో రోజుల తరబడి పడిగాపులు
- ఎండీయూ వాహనాలతో యువతకు ఉపాధి




**టెక్కలి:** టెక్కలి మండలం లింగాలవలస పంచాయతీ పరిధి హరిపురం గ్రామానికి చెందిన రోణంకి ఆదిలక్ష్మి ఐదేళ్ల కిందటి వరకు రేషన్ బియ్యం కోసం ఐదు కిలోమీటర్ల దూరంలోని లింగాలవలస వెళ్లేవారు. అక్కడ రెండు మూడు రోజులు పడిగాపులు కాస్తే తప్ప రేషన్ అందేది కాదు. ఒక్కోసారి సాంకేతిక కారణాలు చెప్పి రేషన్ బియ్యం ఇచ్చేవారు కాదు. ఆదిలక్ష్మికే కాదు వేలాది మందికి ఇదే పరిస్థితి ఎదురయ్యేది. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎం అయ్యాక ప్రవేశపెట్టిన ఎండీయూ వాహనాలతో ఈ అవస్థలు స్నీమటుమాయమైపోయాయి. ఇంటి వద్దనే రేషన్ బియ్యం అందుతోంది. గత టీడీపీ ప్రభుత్వం పాలన వరకు జిల్లా వ్యాప్తంగా మారుమూల గిరిజన గ్రామాలు, పల్లెల్లో రేషన్ లబ్ధిదారులకు రేషన్ సక్రమంగా అందేది కాదు. ఒక్కో నెల సాంకేతిక కారణాలతో రేషన్ బియ్యం అందని దుస్థితి ఉండేది. అలాంటి పరిస్థితులకు స్వస్తి పలికేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపకల్పన చేసిన ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ పథకం ఒక విప్లవాత్మకంగా మారింది. ఈ పథకం ద్వారా ఒక వైపు లబ్ధిదారు ల చెంతకే రేషన్ అందడంతో పాటు సుమారు 844 మంది నిరుద్యోగ యువతకు ఎండీయూ వాహనాల ద్వారా ఉపాధి లభించింది.

### 422 ఎండీయూ వాహనాలతో..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపకల్పన చేసిన ఇంటి వద్దకే రేషన్ వ్యవస్థతో ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా సుమారు 422 ఎండీయూ వాహనాలతో ప్రతీ నెల 6,74,871 రైస్ కార్డుల్లో ఉన్న సుమారు 19,88,491 సభ్యులకు రేషన్ సరుకులు అందజేస్తున్నారు. ఈ వ్యవస్థ వల్ల ప్రతి నెలా ఇంటి వద్దకే రేషన్ అందుతోందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### పనులు మానుకునేవాళ్లం



తెలుగుదేశం ప్రభుత్వంలో రేషన్ బియ్యం కావాలంటే, మా కూలి పనులు మానుకుని రోజుల తరబడి టెక్కలిలో డీలర్ దగ్గరకు, మా ఊరికి తిరిగే వాళ్లం. ఒక్కో సారి బియ్యం ఇచ్చే వాళ్లు కాదు. బియ్యం లేకపోవడంతో మా ఊరిలో అందరూ ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు జగనన్న పాలనలో మా ఊరికే రేషన్ బియ్యం వస్తున్నాయి.

– కిల్లాన రిబ్బిక, నవరగోపాలపురం, టెక్కలి మండలం.

### రోజుల తరబడి తిరిగేవాళ్లం



గత టీడీపీ ప్రభుత్వంలో ప్రతి నెల రేషన్ బియ్యం కోసం రోజుల తరబడి తిరిగేవాళ్లం. ఉదయాన్నే ఇంటి నుంచి ఆటోలతో బయల్దేరి రేషన్ డిపో దగ్గరకు వెళితే, అక్కడ గంటల కొద్దీ కాపలా కాసేవాళ్లం. ఒక్కో సారి రెండు మూడు రోజులు గడచిన తర్వాత రేషన్ బియ్యం ఇచ్చేవాళ్లు. ఇప్పుడు మా ఊరికే రేష న్ బండి వస్తోంది. సీఎం జగన్ బాబు దయ వల్ల రేషన్ కష్టాలు తీరాయి.

– రోణంకి ఆదిలక్ష్మి, హరిపురం,లింగాలవలస పంచాయతీ, టెక్కలి మండలం

---

## మేలు చేసిన ప్రభుత్వానికి పట్టం కట్టండి



శ్రీకాకుళం రూరల్: మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- చంద్రబాబు మాయమాటలు నమ్మొద్దు
- ఎన్నికల ప్రచారంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు

**శ్రీకాకుళం రూరల్:** టీడీపీ అధినేత చంద్రబాబు మతిలేని మాటలు మాట్లాడుతున్నారని, వాటిని నమ్మవద్దని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. రూరల్ మండల పరిధిలోని అలికాం, కంచుభూమయ్యపేట, సిలగాం సింగువలస, బైరివానిపేట౹ సానివాడ, వప్పంగి, శ్యామ్‌పాలెం గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజల జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చేలా ఉండాలని, అటువంటిదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వమన్నారు. చిన్నచిన్న మార్పులను దృష్టిలో పెట్టుకొని మన జీవితాలను బాగుచేస్తున్న ప్రభుత్వాలను ఎప్పుడూ వదులుకోవద్దన్నారు. అభివృద్ధి జరగలేదని కొందరు విష ప్రచారం చేస్తున్నారని, వాటిని తిప్పికొట్టాలన్నారు. మన కళ్లెదుటే బాగుపడిన పాఠశాలలు, కొత్తగా నిర్మించిన సచివాలయ భవనాలు, ఆర్‌బీకేలు తదితర భవనాలు ప్రతిపక్షాలకు కనిపించకపోవడం సిగ్గుచేటన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి భూములు తీసుకున్నవారైతే రాష్ట్రంలో 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రూ.12,800 కోట్లు ఖర్చుపెట్టి భూములను కొనుగోలు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. గతంలో టీడీపీకి అధికారం ఇవ్వడం వల్ల జన్మభూమి కమిటీ సభ్యులు దోచుకున్నారని గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాకే జిల్లా అభివృద్ధి చెందిందన్నారు.



శ్రీకాకుళం రూరల్: అలికాంలో ర్యాలీ నిర్వహిస్తున్న ధర్మాన

**గార:** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేశామని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్ మనోహర్‌నాయుడు అన్నారు. గురువారం అంపోలు పంచాయతీ చల్లపేట, రామకృష్ణాపురం, అంపోలు గ్రామాల్లో ఉపాధి హామీ వేతనదారులతో మాట్లాడారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో దోచుకున్నారని, అలాంటి వ్యక్తులు మాయమాటలు చెప్పేందుకు మళ్లీ వస్తున్నారని, వారిని నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, సర్పంచ్ గొండు జయరాం తదితరులు పాల్గొన్నారు.



గార: ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): 28వ డివిజన్‌లో మహిళలకు కరపత్రం అందిస్తున్న మండవల్లి రవి



శ్రీకాకుళం రూరల్: సింగుపురం పంచాయతీ శాంతినగర్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన గజలక్ష్మి



శ్రీకాకుళం రూరల్: సానివాడలో ధర్మానకు తిలకం దిద్దుతున్న మహిళలు

---

## వైఎస్సార్ సీపీతోనే సంక్షేమాభివృద్ధి



ఎచ్చెర్ల క్యాంపస్: అరిణాం అక్కివలసలో ఎమ్మెల్యే కిరణ్‌కు తిలకం దిద్దుతున్న మహిళలు

- ఎన్నికల ప్రచారంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్

**ఎచ్చెర్ల క్యాంపస్:** వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. అరిణాం అక్కివలస, ఎచ్చెర్ల, ఎస్ఎంపురం గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమిగా ఒక్కటైన ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ హామీల పేరిట ప్రచారం చేస్తున్న చంద్రబాబుకు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. వైఎస్సాస్ర్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, రాష్ట్ర ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బల్లాడ హేమమాలినీ రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, పరిశీలకులు ఎన్ని ధనుంజయ, జేసీఎస్ కన్వీనర్ మాడుగుల మురళీధర్‌బాబా, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దనరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దాడ శంకర్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి జరుగుళ్ల శంకరరావు, సర్పంచ్‌లు అంబటి శ్రీనివాసరావు, కోన సూర్యారావు, తండ్యాన జయలక్ష్మి, ఎంపీటీసీలు కింతలి ఈశ్వరరావు, కూన ఈశ్వరమ్మ, దన్నాన ఈశ్వరమ్మ, నాయకులు కె.వి.వి.సత్యనారాయణ, కూన అప్పలనాయుడు, పంచిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**రణస్థలం:** ప్రజా సంక్షేమ పాలన మళ్లీ కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. రణస్థలం మండలం కోటపాలెం, పాతర్లపల్లి, మరువాడ, సీహెచ్ రాజాం పంచాయతీలో ఎమ్మెల్యే కిరణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి లంకలపల్లి ప్రసాద్, మాజీ ఎంపీపీ గొర్లె విజయకుమార్, మాజీ సర్పంచ్‌లు గొర్లె జగదీష్, రాధాకృష్ణ, అచ్చిబాబు, కంబపు నర్సింహులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్ఎంపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



రణస్థలం: కోటపాలెం ప్రచారంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

**ఎచ్చెర్ల:** రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ధర్మవరం సర్పంచ్ అల్లు కన్నబాబు కోరారు. గురువారం ధర్మవరం పంచాయతీ రామజోగిపేటలో ఉపాధి వేతనదారులతో మాట్లాడారు. సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేద్దామని కోరారు.

**జి.సిగడాం:** మండలంలోని ముషినివలస, జి.సిగడాం గ్రామాల్లో ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్ సతీమణి గొర్లె పరిమళ, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ సతీమణి శ్రీదేవి వైఎస్సార్ సీపీకి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, ఎంపీటీసీ కీర్తి తవుడమ్మ, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, డోల వెంకటరమణ, ఆబోతుల జగన్నాథం, పిల్లల శివకుమార్, మక్క వెంకటిసాయి, ఏర్నేన ప్రకాశరావు, గురాన మానస, కంది రమాదేవి, ఎన్.కుమారి, తిరుమరెడ్డి గౌరీశంకరరావు, వెలిది సాయిరాం, నాయిన సింహాచలం పాల్గొన్నారు.



ఎచ్చెర్ల: ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న సర్పంచ్ అల్లు కన్నబాబు



జి.సిగడాం: ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న గొర్లె పరిమళ, బెల్లాన శ్రీదేవి

### 32 మద్యం సీసాలు స్వాధీనం

**పొందూరు:** మండలంలోని పలు గ్రామాల్లో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ ఈ.రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన తనిఖీల్లో 32 మద్యం సీసాలు పట్టుకున్నారు. కింతలి పంచాయతీ ఖాజీపేట గ్రామంలో పల్ల అసిరినాయుడు వద్ద 12 మద్యం సీసాలు, కోటిపల్లి గ్రామానికి చెందిన మహిళ వద్ద 20 మద్యం సీసాలు అక్రమంగా నిల్వ ఉంచడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఇరువురిపై కేసు నమోదు చేశారు. ఎస్ఈబీ సిబ్బంది ఉన్నారు.

### 'తాబేళ్లను సంరక్షించాలి'



తాబేలు పిల్లలను సముద్రంలోకి విడిచిపెడుతున్న దృశ్యం

**సోంపేట:** ఆలివ్ రిడ్లే తాబేళ్లను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాశీబుగ్గ రేంజ్ ఆఫీసర్ మురళీకృష్ణం నాయుడు అన్నారు. మండలంలోని ఇస్కలపాలేం గ్రామంలో ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సముద్ర తాబేళ్ల సంరక్షణ కేంద్రం నుంచి 1,051 తాబేలు పిల్లలను సముద్రంలోకి అటవీ శాఖాధికారులు గురువారం విడిచిపెట్టారు. ఈ సందర్భంగా మురళీకృష్ణం నాయుడు మాట్లాడుతూ సముద్రపు తాబేళ్లు పర్యావరణానికి, సముద్రానికి ఎంతో మేలు చేకూరుస్తాయన్నారు. మత్స్యకారులు చేపలు వేటాడే విధానంలో మార్పుల వలన సముద్రంలో తాబేళ్లు అంతరించిపోతున్నాయని పేర్కొన్నారు. మత్స్యకారులు వేసవికాలంలో తాబేలు గుడ్లను సేకరించి, పొదిగిన అనంతరం పిల్లలను సముద్రంలోకి విడిచిపెట్టాలని సూచించారు. బారువ, వజ్రపుకొత్తూరు, కపాసుకుద్ది సెక్షన్ ఆఫీసర్లు రాజేంద్ర, రాఘవయ్య, డీఆర్వో రాము, ట్రీ ఫౌండేషన్ జిల్లా కో–ఆర్డినేటర్ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌తోనే మత్స్యకారుల సంక్షేమం

**రణస్థలం:** సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలోనే మత్స్యకార కుటుంబాల్లో మార్పు వచ్చిందని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. కోటపాలెం సమీపంలో బుధవారం మత్స్యకారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో ఎక్కడో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి చిక్కుకున్న మత్స్యకారులను ప్రత్యేక బస్సులలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి క్షేమంగా తీసుకువచ్చారని గుర్తు చేశారు. పాకిస్తాన్‌లో చిక్కుకున్న సమయంలోనూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మత్స్యకార బతుకుల్లో వెలుగులు తీసుకొచ్చారని చెప్పారు. బుడగట్లపాలెంలో రూ.360 కోట్లతో జెట్టీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. మత్స్యకార భరోసా కింద రూ.10 వేలు తెప్పలు, వలలు, డీజిల్‌పై రాయితీ కల్పించారని వివరించారు. రానున్న ఎన్నికల్లో మత్స్యకారులంతా వైఎస్సార్ సీపీనే ఆదరించాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, ఏఎంసీ చైర్మన్ లంకలపల్లి ప్రసాద్, రణస్థలం, ఎచ్చెర్ల జెడ్పీటీసీ సభ్యులు టొంపల సీతారాం, బల్లాడ హేమామాలిని రెడ్డి, మాజీ ఎంపీపీ గొర్లె విజయకుమార్, మత్స్యకార సంఘ నాయకులు కోన నర్సింగరావు, మైలపల్లి కామరాజు, అంబటి రాంబాబు, మూగి శ్రీరాములు, మాగుపల్లి రాంబాబు, గడి రాంబాబు, అల్లిపల్లి రాముడు, యర్రయ్య, అప్పన్న, తాత, గురువులు, తాడి తాతారావు, రాజు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్. పక్కన ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

## దళితులంతా వైఎస్సార్ సీపీ వెంటే..

**రణస్థలం:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోని వచ్చిన వెంటనే సీఎం జగన్ దళితవాడలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించడం హర్షణీయమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గ స్థాయి దళితుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తామని పలుమార్లు ప్రకటించిందని గుర్తు చేశారు. దళితుల ద్రోహిగా ఉన్న బీజేపీ ప్రభుత్వ పునాదులు ఎచ్చెర్ల నుంచే కదలాలని పిలుపునిచ్చారు. దళితులపై చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కు అభిమానం లేదని, అందుకే వారి మేనిఫెస్టోలో దళితుల ప్రస్తావన లేదన్నారు. ఎన్నడూ లేని విధంగా ఉపముఖ్యమంత్రి, హోం మంత్రి పదవి దళిత మహిళకే కట్టబెట్టిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. సమావేశంలో ఎచ్చెర్ల నియోజకవర్గ పరిశీలకులు అంధవరపు సూరిబాబు, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఏఐఎం రాష్ట్ర కన్వీనర్ తైక్వాండో శ్రీను, అధిక సంఖ్యలో దళితులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

### పునరావాస కేంద్ర నిర్మాణానికి సాయం



నగదు అందజేస్తున్న తేలుకుంచి గ్రామస్తులు

**కంచిలి:** మండలంలోని మండపల్లి గ్రామంలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వానప్రస్థాశ్రమం ఆవరణలో దివ్యాంగ చిన్నారుల పునరావాస కేంద్రాన్ని నూతనంగా నిర్మిస్తున్నారు. దీనికి ఇచ్ఛాపురం మండలం తేలుకుంచి గ్రామస్తులు గురువారం సాయం అందించారు. గ్రామానికి చెందిన వైబీఎస్ఎఫ్ గ్రూపు యువకులు 60 సిమెంట్ బస్తాలకు తగ్గట్టుగా రూ.21,100 లను ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుళ్ల రమేష్‌కు గురువారం అందజేశారు. ఈ గ్రూపు సభ్యులు ఇదివరకే నిత్యాన్నదానం సేవలను కూడా కొనసాగిస్తున్నారని రమేష్ తెలిపారు. వీరి దాతృత్వానికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.